

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

మంగళవారం 30 ఏప్రిల్ 2024 పేజీలు 8

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- బరిలో 29 మంది అభ్యర్థులు
- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు




**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 29:**
పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం నాటితో ముగియగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానం నుండి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మొత్తం 42 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్క్రూటినీ సందర్భంగా 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని గుర్తు చేశారు. మిగతా 32 మంది అభ్యర్థులలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, ఎన్నికల బరిలో 29 మంది అభ్యర్థులు మిగిలారని వివరించారు. స్వతంత్ర అభ్యర్థులు ముత్యం రఘు, పోతు నాగార్జున్, పోతు రవి తమ నామినేషన్లను వాపస్ తీసుకున్నారని

మిగతా2లో..

## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకుంటుంది

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్

**కామారెడ్డి , ఏప్రిల్ 29,( ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అసెంబ్లీ ఎన్నికల విజయంతోనే తేటతెల్లమైందని అవినీతి అక్రమాలకు పాల్పడిన పాలకులకు ఇంట్లో కూర్చుని పెట్టడం జరిగిందని జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలోను ప్రజలు కాంగ్రెస్పై మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారంకామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం లో షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పది సంవత్సరాలలో తెలంగాణ ధనిక రాష్ట్రం చేస్తానని దగా చేసి ఒక కుటుంబమే లాభ పడిందని ఆయన అన్నారు దళితులకు మూడెకరాల భూమి అట్టడుగు వర్గాలకు గృహాలు అర్హులకు రేషన్ కార్డులు నిరుద్యోగులకు అవకాశాలు ఇవ్వలేక




పోయారని ఆయన ఆరోపించారు ప్రజలకు అహంకారం వస్తే ఎంతటి వాళ్ళనైనా మెడలు వంచే సత్తా ఒక ప్రజలకే ఉంటుందని నిరూపించారని ఆయన అన్నారు ప్రజల మధ్య ఉండే వారికి ఓట్లు వేయడం ఈ ప్రాంత ప్రజలకు తెలుసని ఆయన ఇతర పలికారు తాము అధికారంలోకి వస్తే ఇస్తామన్న గ్యారంటీలు ఇంచుమించుగా పూర్తి చేస్తున్నామని ఎన్నికల అనంతరం మిగతావి పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఇవన్నీ ప్రజలు చూస్తూనే ఉన్నారని ఆయన వివరించారు రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే దేశం రాష్ట్రం తో పాటు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ప్రజలను కోరారు మండలంలోని నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు

మిగతా5లో..

## ఓటర్లకు అవగాహనపై 'సీబీసీ' ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఆదనపు కలెక్టర్

- ఓటుతోనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం ఎన్నికల సాధారణ పరిశీలకులు
- ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



మిగతా2లో..

## గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)**
త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవలసిందిగా కామారెడ్డిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులకు, ఎంపిడిఓ లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ నుండి ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు,




మిగతా2లో..

## పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలుస్తాడు

### అర్బన్ మాజీ శాసనసభ్యులు గణేష్ బి గాల

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 29:**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని రోడ్లో గల జనార్ధన్ గార్డెన్లో మాజీ శాసనసభ్యులు గణేష్ బి గాల నిర్వహించిన లోక్ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల , ఎంపీ అభ్యర్థి గౌ.శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మరియు రాజ్యసభ సభ్యులు శ్రీ సురేష్ రెడ్డి హాజరై మాట్లాడారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది అందులో రూ.200 ఉన్న



పెన్షన్ రూ .2000 చేశారు. కళ్యాణ లక్ష్మి 50 వేల నుంచిరూ. 1 లక్ష,16 రూపాయలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదు టిఆర్ఎస్ పార్టీకే ఎందుకు ఓటు వేయాలంటే అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలను ఆదుకున్నది కెసిఆర్ ప్రభుత్వమే ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పెన్షన్, కళ్యాణ లక్ష్మి దిక్కులేదు. కానీ కళ్యాణ లక్ష్మి రూ.1 లక్ష,16తో పాటు తులం బంగారం ఇస్తానని అబద్ధాలు

మిగతా2లో..

## ఈనెల ఆరున నిజామాబాదుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 29:**
నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ వచ్చేనెల మే 6వ తారీఖు నాడు బస్

మిగతా3లో..

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. దీంతో ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీలో అరవింద్ ధర్మపురి (బీజేపీ), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్), జీవన్ రెడ్డి తాటిపర్తి (కాంగ్రెస్), పుప్పాల లింబాద్రి (బీఎస్పీ), అబ్బగోని అశోక్ గౌడ్ (బహుజన లెఫ్ట్ పార్టీ), అలీ మన్సూర్ (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ), కండెల సుమన్ (ధర్మ సమాజ్ పార్టీ), గుయ్య సాయి కృష్ణమూర్తి (యుగ తులసి పార్టీ), గోలి నరేష్ (దళిత బహుజన పార్టీ), దేవతి శ్రీనివాస్ (బహుజన ముక్తి పార్టీ), భూక్యా నందు (విద్యార్థుల రాజకీయ పార్టీ), మొగిలి రాజ్ కుమార్ (ఇండియా ప్రజా బంధు పార్టీ), యోగేందర్ గట్ల (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), ఆరె రాజేందర్ (స్వతంత్ర), కొత్తకొండ శక్తిప్రసాద్ (స్వతంత్ర), కోటగిరి శ్రీనివాస్ (స్వతంత్ర), గంట చరితా రావు (స్వతంత్ర), గోపి చంద్రయ్య (స్వతంత్ర), టుటుకూరు జీవన్ రెడ్డి (స్వతంత్ర), దేశబోయిన లక్ష్మీనారాయణ (స్వతంత్ర), బీబీ.నాయక్ (స్వతంత్ర), పాలమూరు సాయి నిఖిల్ (స్వతంత్ర), ప్రశాంత్ కట్రాజి (స్వతంత్ర), మాలావత్ విఠల్ (స్వతంత్ర), రాగి అనిల్ (స్వతంత్ర), రాపల్లి సత్యనారాయణ (స్వతంత్ర), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర), వేముల విక్రమ్ రెడ్డి (స్వతంత్ర), సయ్యద్ అస్గర్ (స్వతంత్ర) అభ్యర్థులు బరిలో ఉన్నారని కలెక్టర్ వివరించారు. కాగా, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భేటీ అయ్యారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థుల పేర్లను బట్టి, అధికార తెలుగు భాష వర్ణమాల ప్రకారంగా క్రమ సంఖ్యా, గుర్తులు కేటాయించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియల్లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్డీఓ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహనపై 'సీబీసీ' ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, అదనపు కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)

నిజామాబాదు కలెక్టరేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్29: ప్రతి ఓటరు నిజాయితీతో ఓటు వేయడం ద్వారా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. రాబోయే లోకసభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో నిజామాబాద్ టీఎస్ఆర్టిసి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 3 రోజుల ఛాయాచిత్ర ప్రదర్శన (ఫోటో ఎగ్జిబిషన్)ను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ (2005 బ్యాచ్), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్.కిరణ్ కుమార్ లు రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ....సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్యం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. సమాజంలోని విద్యావంతులు, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. యువత ఓటు వినియోగించడంలో నిజాయితీని ప్రదర్శించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని, దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఓటు హక్కు దేశ సంక్షేమానికి అభివృద్ధికి పునాది లాంటిదన్నారు. డెమొక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అన్నారు. ఒక ఓటు ఒక మంచి సమాజాన్ని సృష్టిస్తుందన్నారు.

ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కే ఆధారమన్నారు. ఈ ఛాయ చిత్ర ప్రదర్శన మే 01వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో 1951 నుంచి ప్రారంభమైన భారత ఎన్నికల చరిత్ర, మొబైల్ యాప్ లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వరకు అన్ని అంశాలను ప్రదర్శనలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, టీఎస్ఆర్టిసి ఆర్ ఎం కే.జానీ రెడ్డి, స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్, డిడబ్ల్యుఓ ఎస్ కె రసూల్ బి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ శైలి బెల్లాల్, డిప్యూటీ ఆర్ ఎం శంకర్ నాయక్, డిపో మేనేజర్ 2 సాయన్న, ఆకాశవాణి ప్రసార నిర్వహణ అధికారి మోహన్ దాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలుస్తాడు

(మొదటిపేజీ తరువాయి..)

చెబుతున్నారు ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అబద్ధాలకు ప్రజలు నాతో పాటు ఎంతోమంది ఎమ్మెల్యేలను పోగొట్టుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్లు లేక కరెంటు లేక తీవ్ర అవస్థలకు ప్రజలు గురవుతున్నారు రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయి, రైతులు ఆత్మహత్య చేసుకుంటు న్నారు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో గెలిచి అందులో ఫ్రీ బస్సు తప్ప ఇప్పటివరకు ఏది అమలు చేయడం లేదు. మార్పు రావాలి మార్పు రావాలి అంటే నీళ్లు కరెంటు లేక మార్పు తీసుకురావడంపై ప్రజలు మండిపడుతున్నారు మళ్లీ మార్పు రావాలని ప్రతి గ్రామాల్లో ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే అట్ట అడిగిన నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయి బాజిరెడ్డి గోవర్ధన్ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఎంతో అనుభవం ఉంది చాలా సీనియర్ నాయకుడు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి పంపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15న చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి మీద ఒట్టు బాసర అమ్మవారి మీద ఒట్టు అని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే డ్రామా చేసి గెలవాలని ఉద్దేశంతో ఇలాంటివి చేస్తున్నారు కావున ప్రజలు ఈ నాలుగు నెలల్లో వచ్చిన మార్పును గమనించి బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి.అనంతరం మేయర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు, నాయకులు సుజాత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,సుదాం రవిచందర్,ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఎంపీఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద త్రాగునీటి సరఫరా, విద్యుత్, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మతులు చేపట్టుట అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరాను సమీక్షిస్తూ ఎస్.ఆర్.ఎస్.పి లో నీటి లభ్యత ఉన్నదని, బల్క్ గా నీటి సరఫరా కు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా పైప్ లైన్ ల లీకేజి అరికట్టాలని, అవసరం మేర నూతన పైప్ లైన్ లు, ట్యాంకుల నిర్మాణం, నీటి కుళాయిల కనెక్షన్లు, నూతన బోర్ వెల్స్ ఏర్పాటు, పంపుసెట్ల మరమ్మతులు, రిప్లేస్మెంట్ వంటివి శీఘ్రగతిన చేపట్టాలన్నారు. ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో గ్రామాలకు వెళ్లి పైప్ లైన్ లు సరిగ్గా ఉన్నాయా, పగిలిపోయి నీరు కలుషితమవుచున్నదా , నీరు సక్రమంగా సరఫరా అవుచున్నదా, ట్యాంకులు శు భ్రంగా ఉన్నాయా వంటి పరిస్థితులను అధ్యయనం చేసి నీటి కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఎస్.డి.ఎఫ్. క్రింద బోరుబావులు, పంపుసెట్లు ,పైప్ లైన్ల నిర్మాణం వంటి 257 పనులు చేపట్టగా ఇప్పటికే 211 పనులు పూర్తి చేయడం పట్ల ఇంజనీరింగ్ అధికారులను అభినందిస్తూ మిగిలిన 46 పనులను కూడా మూడు రోజులలోగా పూర్తి చేయవలసినదిగా సూచించారు.

నీటిని పొదుపుగా వాడుకోవలసిన ఆవశ్యకత కలదని దీనిపై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. రైతులు కూడా వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని, పంట పొలాలలో 8 x 8 సైజ్ లో పాంపాండ్స్ ఏర్పాటు చేసుకొని గట్టు వెంట టేకు చెట్టు పెట్టు కోవడం, చేప పిల్లల పెంపకం వంటివి చేపట్టడం వల్ల అటు ఆదాయంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశముందని అన్నారు. గ్రామాలలో జాబ్ కార్డు కలిగిన రైతు వారీగా వివరాలు సేకరించి ఈ విషయంపై వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా నీడ , మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టవలసిన పనుల గురించి సమీక్షిస్తూ జిల్లాలో వేయి పాఠశాలలో వివిధ పనులు చేపట్టుటకు 10 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాగా ఇప్పటి వరకు 196 పాఠశాలలో చేపట్టవలసిన పనులపై అంచనాలు రూపొందించి 25 శాతం అడ్వాన్స్ గా 87 లక్షలు అందించామని పనులు కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన పాఠశాలలో కూడా చేపట్టవలసిన పనులకు ఖచ్చితమైన అంచనాలు రూపొందించి బుధవారం లోగా నివేదికలు అందిస్తే 25 శాతం డబ్బులు విడుదలే చేస్తామని, పాఠశాలలు తెరిచేలోగా మంచినీరు, విద్యుత్, టాయిలెట్స్, స్లాబ్, ఫ్లోరింగ్ , కిటికీలు, తలుపులు వంటి చిన్న చిన్న మరమ్మతు పనులుచేపట్టి అన్ని పూర్తిచేయాలన్నారు. ప్రధానంగా లోక సభ ఎన్నికల దృష్ట్యా పాఠశాలలో పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేసే పాఠశాలలో తక్షణమే లైట్, ఫ్యాన్ ఉండే విధంగా విద్యుత్ పనులు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ డి ఓ చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ రాజు, మిషన్ భగీరథ ఈఈ రమేష్, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిపిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య నసీం గారికి ఘనంగా వీడ్కోలు




తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఏప్రిల్ 29: అకడెమిక్, పాలనా పరమైన పదవులలో ఆచార్య నసీమ్ తనదైన ముద్ర వేశారని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి అన్నారు. Pharmaceutical Chemistry సీనియర్ ఆచార్యులు నసీమ్ పదవీ విరమణ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ (అటుట్) ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన సమావేశానికి హాజరై ప్రొఫెసర్ యాదగిరి మాట్లాడారు. యూనివర్సిటీలో హెడ్ ఆఫ్ ద Department, chairperson BoS లాంటి పలు అకడెమిక్ పదవులను సమర్థవంతంగా నిర్వహించిన నసీమ్ యూనివర్సిటీ తొలి మహిళా అడ్మినిస్ట్రేటర్ గా అన్ని పదవులు నిర్వహించిన ఆమె పాలనలో తనదైన ముద్ర వేశారని అన్నారు. క్రమశిక్షణ కు మారు పేరు గా nilicharanadamlo అతిశయోక్తి లేదని అన్నారు. అటుట్ అధ్యక్షుడు ఆచార్య చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఆచార్య నసీమ్ ఏనాడు పదవుల కోసం పాకులాడ లేదని, పదవులు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయని అన్నారు. ఒకానొక సందర్భంలో మూడోసారి రిజిస్ట్రార్ పదవికి అవకాశం వచ్చినా తిరస్కరించారు అని అన్నారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అరతి మాట్లాడుతూ ప్రొఫెసర్ నసీమ్ అజాతశత్రువు అని కొనియాడారు. ఆమె సహ ఉద్యోగులతో ఎంతో ఆత్మీయత తో ఉన్నారు అని అన్నారు. అటుట్ సభ్యులు ఆచార్యులు రవీందర్ రెడ్డి, రాంబాబు, త్రివేని, లావణ్య లు ప్రొఫెసర్ నసీమ్ సేవలను కొనియాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అటుట్ సభ్యులు ప్రొఫెసర్ నసీమ్ ను ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షల ఫీజు వివరాలు

తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఏప్రిల్ 29: తెలంగాణ వర్సిటీ పరిధిలోని బి ఏ./ బీకాం./ బీఎస్సీ./ బీబీఏ./ కోర్సులకు ఒకటవ, మూడవ,మరియు ఐదవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ 2019 నుండి 2023 బ్యాచ్ కు చెందిన వారికి మాత్రమే మే/ జూన్ –2024 లో పరీక్షలు జరుగుతాయి.పరీక్ష ఫీజు తేదీ అపరాధ రుసుము లేకుండా 07-05-2024 వరకు. 100 రూ అపరాధ రుసుముతో తేదీ=08-05-2024 వరకు చెల్లించవచ్చునని కంట్రోలర్ ఆచార్య అరుణ పేర్కొన్నారు .పూర్తి వివరాలు: తెలంగాణ వర్సిటీ వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగిందని పరీక్షల నియంత్రణ అధికారిని ఆచార్య ఎం. అరుణ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీ జీ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ప్రశాంతం

తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఏప్రిల్ 29: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధి అనుబంధ కళాశాలల పీ. జీ.పరీక్షలు ఐదవ. రోజు ప్రశాంతంగా జరిగాయి.

ఈరోజు జరిగిన ఎంబీఏ ,ఎంసీఏ నాలుగవ సెమిస్టర్ మరియు ఐఎంబీఏ పదవ సెమిస్టర్ ఎల్.ఎల్.బి మరియు ఎల్.ఎల్.ఎమ్ ఒకటవ సెమిస్టర్ రెగ్యులర్ ఐదవ. రోజు న పరీక్షలకు మొత్తం విద్యార్థుల సంఖ్య 358 కాగా హాజరైన విద్యార్థుల సంఖ్య 331 గైరాయిజరు అయిన వారి సంఖ్య 20 మంది విద్యార్థులు ప్రశాంతంగా జరిగాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## సమస్యాత్మక ప్రాంతాలలో B99CRPF/RAF, పోలీస్ బలగాలతో బోధన్ లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ



**బోధన్ .ఎప్రెల్ 29(ప్రజా జ్యోతి)**

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో సోమవారం ఉదయం పట్టణంలో B99CRPF/RAF అసిస్టెంట్ కమాండర్ నందవర్ జితేందర్ రామచంద్ర, ఏసిపి శ్రీనివాస్ వారి బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని సమస్యత్మక ప్రాంతాలలో, పలు కూడలిలో కాలనీలకుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తా నుండి వీక్లీ మార్కెట్, హెడ్ పోస్ట్ ఆఫీస్, పాన్ గల్లి, బిటి నగర్, సరస్వతి నగర్, కొత్త బస్టాండ్, వెంకటేశ్వర కాలనీ తదితర కాలనీలా గుండా నిర్వహించారు. ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండడం కోసం ఈ ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎసిపి శ్రీనివాస్ తెలిపారు.

ఈ ఫ్లగ్ మార్చ్ లో సిఆర్పిఎఫ్ బలగాలు రమేష్ కుమార్ రవీంద్ర రోషన్ రాంభూషణ్ మిశ్రా, పోలీస్ సిబ్బంది టౌన్ రూరల్ సీఐలు వీరయ్య, నరేష్, ఎస్ఐలు నాగనాథ్ పోలీసు బృందం పాల్గొనడం జరిగింది.

## బుద్దె రాజేశ్వర్ కుటుంబన్ని పరమర్శించిన మజి మంత్రి మండవ వకటేశ్వర్ రావు



**బోధన్ .ఎప్రెల్ 29(ప్రజా జ్యోతి )**

ఇటివల గుండె పొటుతొ మరాణించిన సాలురా మండలనికి చెందిన నాయకుడు బుద్దె రాజెశ్వర్ కుటుంబన్ని సొమ వారం రొజు మజి మంత్రి మండవ వేంకటేశ్వర్ రావు పరమర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదర్చరు రాజకియ పార్టిలకు అతితంగా అందరిని కలుపుకు పొయె నాయకుడు బుద్దె రాజేశ్వర్ అని అన్నరు ఆయన మృతి రాజకియలకు తిరాని లొటు అని మండవ అన్నరు వారి కుటుంబనికి కాంగ్రెస్ పార్టి అండగా ఉంటుందాని అన్నరు.

## బీజేపిలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

**మాక్లూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :**

మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుబ్బారావు ఆదివారం నిజామాబాద్ లో 30 మందితో బీజేపి లో చేరడం జరిగింది.బీజేపి ఎంపీ అభ్యర్థి అరవింద్,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరారు. వీరికి ఎంపీ అభ్యర్థి అరవింద్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీజేపీ లో చేరినట్లు మాజీ సర్పంచ్ సుబ్బారావు తెలిపారు.మాజీ సర్పంచ్ సుబ్బారావు వెంట బీజేపీలో చేరిన వారిలో శ్రీకాంత్,రవి,శ్రీనివాస్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులచారి,బీజేపీ మాక్లూర్ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ రిజియన్ ఎం యల్ బి ఛాంపియన్లుగా నిలిచిన క్రీడాకారులకు సత్కారం

### క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని జాతీయ స్థాయిలో రాణించాలి



**సిరికొండ, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

విద్యార్థులు హైదరాబాద్ రిజియన్ ఎం యల్ బి ఛాంపియన్ గా నిలివడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని జాతీయ స్థాయిలో రాణించాలని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. హైదరాబాద్ రీజియన్ (తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కలిపి ) మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం యల్ బి ) కప్ అండర్ 12 ఛాంపియన్ గా నిలిచిన సత్యశోధక్ పాఠశాల జట్టు క్రీడాకారులను ఆదివారం పాఠశాలలో సత్కరించడమైనది. పాఠశాలకు చెందిన పి. హేమంత్,డి.శ్రీకాంత్, కె.హర్షవర్ధన్, జి.విశాల్ డి.అన్వేష్, బి.తిరుపతి, యస్ . స్నేహిత్, కే . శ్రీకాంత్,బి.సాత్విక్, జి.ప్రతీప్, బి హర్షిత్, కె. అజయ్ లకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించడమైనది. పాఠశాల జట్టు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించిన వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ లను అభినందించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర సాధనతోనే క్రీడలలో రాణించవచ్చని, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుచుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ జోరందుకున్న ప్రచారం



**బోధన్ .ఎప్రెల్ 29(ప్రజా జ్యోతి)**

బోధన్ పట్టణంలో నీ ఒకటో వార్డు ఆచన్ పల్లి ప్రాంతంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ అధ్యక్షుడు పాషా మోహినొద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. గత పది ఏళ్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ప్రజలను మోసం చేశాయని, తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే అన్ని విధాల అభివృద్ధి పరచుకోవచ్చని, ఇప్పటికే ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందని మరికొన్ని ఎన్నికల తర్వాత నిర్వహించడం జరుగుతుందని కాబట్టి ప్రజలందరూ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, మాజీ సర్పంచ్లు వీరభద్ర రావు, బంటు సాయిలు, మాజీ ఎంపీటీసీ సురేందర్ గౌడ్, ఇంద్ర కరణ్, కౌన్సిలర్ దాము, పౌల్, విజయ్, ధనుంజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ, తల్లారి నవీన్, విష్ణువర్ధన్, ఈనాయత్, దీన్ దయాల్, గంగాధర్ గౌడ్ తదితర ప్రముఖులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం....



**రుద్రూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :**

రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ సంయుక్త, ఫుడ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిభిరంలో 246 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా అందరికీ బిపి, షుగర్ టెస్టులతో పాటు అవసరమైన వారికి ఈసీజీ టెస్ట్ లు, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ఫుడ్ సైన్స్ కాలేజ్ వారి ఎన్ ఎస్ ఎస్ ఏడు రోజుల క్యాంప్ లో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిభ హాస్పటల్ నిజామాబాద్ డాక్టర్ జ్యోష్ణ, లైఫ్ కేర్ హాస్పిటల్ బోధన్ డాక్టర్ ఇర్ఫాన్ అలి, మరియు లైన్స్ కంటి



ఆసుపత్రి నుండి డాక్టర్ తహసీన్ వారిచే ఉచితంగా చికిత్సలను నిర్వహించారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ వారిచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో 21 మంది విద్యార్థులు, ఫుడ్ సైన్స్ కాలేజ్ సిబ్బంది రక్తదానాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రుద్రూర్ డాక్టర్ కల్పన అసోసియేట్ డీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జె సాయి ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సంరీన్ అసిస్టెంట్ ప్రొఫెసర్, వారి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్యాంసుందర్ పహాడే, సభ్యులు లయన్ తుక్కి మహేందర్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీ పని వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించిన ముత్యాల సునీల్ కుమార్



**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 29 :**

మండలంలోని తడపాకల్,బట్టాపూర్, తొర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఉపాధి హామీ పథకం కూలీలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు తెలిపి జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గ్యారంటీలను అమలుపరచామని ఆగస్టు 15 లోపు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఇది వరకే ప్రకటించారని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి వరి పంటకు ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ కూలీని 400/- రూపాయలకు పెంచుతామని కూలీలకు గతంలో మాదిరి అన్ని అలవెన్స్ కల్పిస్తామని తెలిపారు. ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులను చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శివనోళ్ల శివకుమార్ , ఎంపీటీసీ ఆడేపు సవిత గంగా ప్రసాద్, రేండ్ల రాజారెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల ఆరున నిజామాబాదుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

యాత్ర ద్వారా నిజామాబాద్ కి వస్తున్న సందర్భంగా.దనిజామాబాద్ జిల్లా కేంద్రంలో చేపట్టవలసిన ర్యాలీ రూట్ మ్యాప్,పలు మీటింగ్ స్థలాలు, మరియు వివిధ పార్కింగ్ స్థలాలు వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలించిన ఎంపీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాజి మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ,రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి ,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పి చైర్మన్ విఠల్ రావు, మాజి ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా,జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ,మాజి నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,సుదాం రవించందర్, సత్య ప్రకాష్,సుక్జిత్ సింగ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పరిపాలన కొనసాగిస్తానంటున్న బీజేపీ ని ఓడించండి

దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మోదీ విధానాలు కొనసాగుతున్నాయి

దేశంలో బిజెపి పార్టీ తప్పుడు విధానాలను ప్రశ్నిస్తున్న విద్యావంతులను, మేధావులను, ప్రగతిశీల శక్తులను అణచివేసి, జైల్లో పెడుతున్నారు

బి. మల్లేష్‌లి సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్



బోధన్ .ఎప్రిల్ 29(ప్రజా జ్యోతి) ఈ లోక్ సభ ఎన్నికల్లో బీ జే పీ, ఆర్ఎస్ఎస్, ఎన్ డి ఏ శక్తులను ఓడించాలంటూ ఈరోజు బోధన్ పట్టణంలోని తట్టికోటలో సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని ప్రపంచ మేధావి డా.బి ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ప్రకారం దేశంలోనే అన్ని జాతుల,మతాల, విభిన్న సంస్కృతుల వారు కలిసిమెలిసి సమైక్యతతో కొనసాగుతున్నదని ప్రపంచం మొత్తం ఇప్పటివరకు కొనియాడుతుంటే, 2014లో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మైనార్టీలు అంటూ క్రిస్టియన్లు అంటూ ముస్లింలు అంటూ దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని, దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మోదీ విధానాలు కొనసాగుతున్నాయని అందుకే బీజేపీని ఓడించాలని బి మల్లేష్ పిలుపునిచ్చారు. దేశంలో కష్టించే రైతులు,కార్మికులు కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కక బాధపడుతుంటే , వీరి కష్టాన్ని దోచుకునే బడాబాబులు, కార్పొరేట్ శక్తులు మాత్రము కోట్లకు పడగలెత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ప్రశ్నిస్తున్న విద్యావంతులు, మేధావులను, ప్రగతిశీల భావాలు కలిగిన వారిని అణచివేతకు గురి చేస్తున్నారని అందుకే ఈసారి జరిగే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయవద్దని ప్రజలకు పిలుపునిస్తున్నామని బి. మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, సహాయ కార్యదర్శి సుల్తాన్ సాయిలు, ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జి. సీతారాం, ధ్యాకం. పోశెట్టి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు ఎస్. బాలయ్య, చాపల లక్ష్మణ్, రాజు, శంకర్, అరుణ, కవిత, లక్ష్మణ్, శంకర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ ఆన్లైన్ మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 29: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కేంద్రంలో గల నిషిత డిగ్రీ కళాశాలలో మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం సందర్భంగా మోడల్ ఎంసెట్ ప్రశ్నాపత్రాలను నిషిత డిగ్రీ కళాశాలల చైర్మన్ రాజుగారు మరియు డాక్టర్ సూరి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ భయాన్ని వదిలి, ప్రశాంతత వాతావరణం లో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని అన్నారు. అలాగే విద్యార్థుల్ని





ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ,వారిలోనే సృజనాత్మకతను వెలికి తీసే రకంగా ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోషమైన మహేష్, రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గత 19 సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహిస్తూ వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి, సృజనాత్మకతను వెలికి తీస్తున్నామని అన్నారు. అలాగే ఈ మోడల్ ఎంసెట్ ఐఐటి చుక్కా రామయ్య గారి ఆధ్వర్యంలో రూపొందించబడుతుందని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహించిన మోడల్ ఎంసెట్ పరీక్షలో 200 మంది విద్యార్థులకు పాల్గొన్నారని తెలియజేశారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం కోసం ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థానాలకు ఎదిగేరకంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దీపిక, నగర అధ్యక్షులు గణేష్ ,నగర సహాయ కార్యదర్శి ఆజాద్ మరియు నగర కమిటీ సభ్యులు సంతోష్ , అజయ్ నగర నాయకులు సూర్య పాల్, లక్ష్మీపతి,వినోద్, ఇంద్రజిత్ శివ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం...!!!!

మాక్లూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు ఉపాధిహామీ పథకం కూలీల వద్దకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతుల వారిగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలంటూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, నాయకులు పోల ప్రవీణ్, లోక సుభాష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ముస్కు శ్రీనివాస్, మల్లారెడ్డి, నేర బాబు రావ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో చోరీ...

మాక్లూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు పలు పరికరాలతో పాటు విలువైన వస్తువులను దొంగతనం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన దొంగతనంపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు వేసవి సెలవులు మంజూరు చేస్తూ ఈ నెల 24వ తేదీన పాఠశాల ముగించుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. తిరిగి మంగళవారం రోజు పని నిమిత్తం పాఠశాలకు వెళ్లగా 4 గదులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి గదుల లోపలికి వెళ్లి చూడగా పరికరాలు, ఇతర వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించమన్నారు. దాదాపు రూ.30 వేల రూపాయల మేర ఆస్తినష్టం వాటిల్లిందని అన్నారు. 50 మెగావాట్ల బాక్స్, స్పీకర్లు, ఇంప్లిఫైర్లు, 2 పరీక్ష పేపర్ల భద్రత బాక్సులు చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్....

మాక్లూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం రోజు ఉదయం 10గంటలకు ముప్కాల్ మండల కేంద్రం లోని రైతు వేదికలో రైతులతో పంట సాగుపై శిక్షణ సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని వ్యవసాయాధికారి రాజ్ కుమార్ అన్నారు. వేసవి కాలంలో కూరగాయలు సాగు, పచ్చి రొట్ట ఎరువులు వాడకం, సమస్యత్మాక నేలల యాజమాన్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం ఉంటుం దన్నారు. అదేవిధంగా వివిధ జిల్లాలకు చెందిన సాగు సమస్యలు సందేహాల గూర్చి శాస్త్రవేత్తలతో చర్చ కార్య క్రమం ఉంటుందని ఇట్టి అవకాశాన్ని రైతు లు వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు..

# వేసవి సెలవుల్లో యూనివర్సిటీలో హాస్టల్ వసతి కల్పించాలని ఎన్ ఎస్ యు ఐ కమిటీ.



తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 29: తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ గారికి వేసవి సెలవుల్లో హాస్టల్ వసతి కల్పించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ యూనివర్సిటీలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారు కావున గ్రూప్ 01 , గ్రూప్ 02 పరీక్షా తేదీలను టీఎస్పీఎస్సీ ప్రకటించడం జరిగింది అందువల్ల విద్యార్థులు వేసవి సెలవులో యూనివర్సిటీలో ఉంటూ పరీక్షలకు సిద్ధం అయ్యేవారికి హాస్టల్ వసతి కల్పించి వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కమిటీ నాయకులు సాగర్ నాయక్, రాజేందర్, మహేష్, నవీన్, అనిల్ ,శ్రీను రాథోడ్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఉగాది పురస్కారాలు అందుకున్న ముప్కాల్ చిన్నారులు



మాక్లూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన చిన్నారులు నార్ల సహస్ర, తిమ్మన్నగారి రియాన్షి లు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో కళాకార్ టివి సంస్థ నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా భరత నాట్యం పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సహస్ర, రియాన్షి లకు సంస్థ నిర్వాహకులు ప్రతిభా పురస్కా రాలను అందజేశారు.ఈ సందర్భంగా చిన్నా రుల గురువుయ నటువంటి ఆమె మాట్లాడుతూ చిన్నా రులకు రాష్ట్ర స్థాయిలో ఉగాది పురస్కారాలు అందుకో వడం గర్వంగా ఉందని భవిష్యత్ లో మరెన్నో జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకో నేలా కృషి చేస్తామని తెలిపారు.చిన్నారులను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్య క్రమం లో చిన్నారులు తల్లిదండ్రులు నార్ల ఉమేష్, ఫొటో స్టూడియో శీను తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో దూకి మహిళ ఆత్మహత్య...

మాక్లూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన అల్లెపు రుకుంబాయి (55) సోమవారం రోజు ఉదయం మనస్తాపానికి గురై స్థానిక ఉర చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కరా చారి తెలిపారు..



